సీఎం రేవంత్‌రెడ్డికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

దేవరకొండ, జనవరి 1 : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే విలేకరులకు తెలిపారు.

కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన షోయబ్

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న షోయబ్

మిర్యాలగూడ, జనవరి 1: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. షోయబ్ సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కేటీఆర్ ఆయనకు సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ, జనవరి 1: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి కోరారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించి కోర్టు కేసులు సత్వరమే పరిష్కారమయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి.నాగమణి, పెరుమాళ్ల వెంకటేశం, బక్కా శ్రీనివాస్‌చారి, రామలింగయ్య, అరుణ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, రాజు, నర్సింహ పాల్గొన్నారు.

అయోధ్య రామాలయ అక్షింతల పంపిణీ

మిర్యాలగూడ పట్టణంలోని 48వవార్డులో అక్షింతలను పంపిణీ చేయడానికి తీసుకువస్తున్న ట్రస్ట్ సభ్యులు

మిర్యాలగూడటౌన్, జనవరి1: అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన స్వామివారి అక్షింతలను ట్రస్ట్ సభ్యులు సోమవారం పట్టణంలోని 48వ వార్డులో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 15 వరకు వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు గూడవారి శ్రీనివాస్, గంజి సుధాకర్, గార్లపాటి ఉమాకర్, అంకినపల్లి సుధాకర్, చెరుపల్లి కరుణాకర్, నాంపల్లి రామ్‌కుమార్, కిరణ్‌రాజ్, ప్రీతంరాజు, తిప్పన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

త్రిపురారం మండలకేంద్రంలో అక్షింతలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

త్రిపురారం : అయోధ్య రామయ్య అక్షింతలను మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో గడపగడపకూ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అయ్యప్ప గురుస్వామి వల్లపు రెడ్డి జాన్‌రెడ్డి, కర సేవకుడు కర్ర జానకిరాంరెడ్డి, చలపతిరెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, మల్లికార్జున్, నగిరి హరీశ్, వేణు, మహేశ్, సిద్ధార్థ, అయోధ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

భక్తులకు ప్రవచనాలు చేస్తున్న మహా స్వామిజీ

సూర్య దేవాలయాన్ని మహా స్వామిజీ సందర్శన

అర్వపల్లి, జనవరి 1 : మండలంలోని తిమ్మాపురం సూర్య దేవాలయాన్ని కర్ణాటక రాష్ట్ర హల్తీపూర్ వామన ఆశ్రమ పీఠాధిపతి మహా స్వామిజీ సోమవారం దర్శించుకున్నారు. లోక కల్యాణార్థం తాను పర్యటిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

నల్లగొండ లోని తన నివాసంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

చిట్యాల : వెలిమినేడు ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చందంపేట మండలం ముడుదండ్ల గ్రామంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్న గ్రామస్తులు

సంబురంగా న్యూ ఇయర్ వేడుకలు

- ఉత్సాహంగా గడిపిన ప్రజలు
- కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల

రామగిరి, జనవరి 1 : 2024 నూతన సంవత్సరం వేడుకలు జిల్లా వ్యాప్తంగా ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయమే కుటుంబ సభ్యులు, బంధువులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రార్థన చేయగా మరో వైపు కేక్ కటింగ్‌లు, ప్రత్యేక గీత ఆలపనతో ఆయా ప్రాంతాల్లో నూతనోత్సవం కనిపించింది. ప్రజాప్రతినిధుల క్యాంపు కార్యాలయాలు, నివాసాల్లో కేక్ కటింగ్‌లు చేసి శుభాకాంక్షలు తెలిపారు.

జడ్పీ చైర్మన్.మాజీ ఎమ్మెల్యే నివాసాల్లో..

నల్లగొండలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వారి నివాసాల్లో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడు అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాక్షించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, అభిమన్యు శ్రీనివాస్, పంకజ్ యాదవ్, కటికం సత్తయ్యగౌడ్, మారగోని గణేశ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధుపాల్గొన్నారు. అనంతరం సూర్యాపేటకు వెళ్లి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని కలిసి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యాలయాల్లో..

నల్లగొండ ఇన్‌చార్జీ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ కలెక్టరేట్‌లోని చాంబర్‌లో ఉద్యోగులతో కలిసి కేక్‌కట్ చేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. పలు ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈవేడుకల్లో నల్లగొండ, మిర్యాలగూడ ఆర్డీఓలు రవి, చెన్నయ్య, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరన్‌రెడ్డి, డీపీఆర్వో పి.శ్రీనివాస్, డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, ఇన్‌చార్జీ మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, జడ్పీలో ఉద్యోగులు కేక్‌కట్‌చేశారు.

చిట్యాల : నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వెలిమినేడు శివారులోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు మండల నాయకులు చిరుమర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర్సింహ,పోకల దేవదాసు, జడల చినమల్లయ్య, బట్టు అయిలేశ్, మేడిశెట్టి ఉమాశంకర్, కోనేటి యాదగిరి ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

త్రిపురారం : నీలాయగూడెం గంగమ్మ దేవాలయం వద్ద నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న నాట్లు వేసేందుకు వచ్చిన కూలీలు

శాలిగౌరారం : పావురాలగూడెం శివారులో కేక్ కట్ చేస్తున్న మహిళా కూలీలు

చిట్యాల : నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎస్ఐ రవి

సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

నల్లగొండ రామాలయంలో ప్రవచనాలు చేస్తున్న రామకృష్ణవార్యులు

హాలియా : రామాలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు

రామగిరి, జనవరి 1 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం నల్లగొండ రామగిరిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో తిరుప్పావై ప్రవచనం, జగదాచార్యులు భగవన్ రామానుజాచార్య, త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి పాదకలకు ఆరాధన అష్టోత్తర పూజ కార్యక్రమాలు శాస్త్రయుక్తంగా అర్చక స్వాముల మంత్రోచ్చారణలతో నిర్వహించారు. అనంతరం చిన్నజీయర్ స్వామి శిష్యులు ప్రముఖ ప్రవచనకర్త ఉపన్యాసరత్న రామకృష్ణమాచార్యులు తిరుప్పావై విశిష్టత తెలిపి ప్రవచనలు చేశారు. గోదా రంగనాయక స్వామి వార్ల వత్రం మహాత్యం వెల్లడించారు. వేడుకల్లో ఆలయ ఈఓ జయరామయ్య, కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వికాస తరంగణి నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

రామాలయంలో ధనుర్మాస పూజలు

హాలియా, జనవరి 1 : హాలియాలోని కోందండ రామాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం నాయగనాయి ఉత్సవం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు వెంకటాచార్యులు మాట్లాడుతూ ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న కూడారై ఉత్సవం, 14న గోదా రంగనాయక కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటాచార్యులు, తిరుప్పావై భక్త బృందం పాల్గొన్నారు.

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ చేయూత

నిత్యావసర వస్తువులు అందజేస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు

నకిరేకల్, జనవరి 1 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్లూరు గ్రామానికి చెందిన భాస్కర్ ఏడాది క్రితం, ఆయన భార్య కవిత వారం క్రితం అనారోగ్యంతో మరణించారు. దాంతో వారి ముగ్గురు పిల్లలు కావ్య, శ్రీవాణి, కుమార్ అనాథలయ్యారు. పూట గడవడమే కష్టంగా ఉన్న ఈ నిరుపేద కుటుంబానికి నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బాధితుల ఇంటికెళ్లి 100 కిలోల బియ్యం, నిత్యావసరాలు, బ్లాంకెట్లు, స్వెట్టర్లు అందించి మానవత్వం చాటుకున్నారు. ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేశ్ మాట్లాడుతూ కొంత మంది స్నేహితులం కలిసి ఒక వాట్సాప్ గ్రూపుగా ఏర్పడి మూండేళ్లుగా ప్రతి నెలా రూ.200 డొనేట్ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్న వారికి సాయం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు పులిరాజు, బాలు, మైసయ్య, నర్సింహ, సాయికుమార్ పాల్గొన్నారు.

సమిష్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

కట్టంగూర్ : మండల కేంద్రానికి చెందిన పోలగోని రమేశ్ అనారోగ్య కారణంగా కొద్ది రోజులుగా ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. కుటుంబ పోషణ కష్టంగా ఉండడంతో విషయం తెలుసుకున్న సమిష్టి ఫౌండేషన్ సభ్యులు రమేశ్‌ను సోమవారం పరామర్శించి 25 కిలోల బియ్యంచ14 రకాల నిత్యావసర సరుకులను సంస్థ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో గోగు బాల సైదులు, గట్టిగొర్ల యాదగిరి, పల్స సందీప్, గుండు ఉపేందర్, అయితగోని శివ, గుండు రాజు, మాదగోని నర్సింహ, సైదులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

నకిరేకల్, జనవరి 1 : చారిటబుల్ లయన్స్‌క్లబ్ నకిరేకల్, లయన్స్ క్లబ్ సెంటోనియల్, లయన్స్ క్లబ్ నవ్య నకిరేకల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కొత్త సంవత్సర కేక్ కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. అనంతరం వారికి పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఆశ్రమం మొదటి అంతస్తు నిర్మిస్తున్న భవనానికి వినాయక పూజలు అనంతరం నూతన దర్వాజను నిలబెట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చార్టర్ ప్రెసిడెంట్, పూర్వ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ వై మోహన్‌రెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బొల్లం కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ నకిరేకల్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, పూర్వ అధ్యక్షుడు బానాల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

త్రిపురారం, జనవరి 1: మండల కేంద్రానికి చెందిన జనకల్ లక్ష్మయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట కుమ్మరి విజయ్, అవిరెండ్ల సైదులు, అనుముల బాలయ్య, సైదులు, నాగరాజు, రాజు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గంజి శ్రీను (ఫైల్)

దేవరకొండ, జనవరి 1 : బొలేరో ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణ సమీపంలోని దర్గా వద్ద ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లికి చెందిన గంజి శ్రీను (40) సొంత పనిమీద బైక్‌పై దేవరకొండకు వచ్చాడు. పనులు ముగించుకొని రాత్రి ఇంటికి పయనమయ్యాడు. దర్గా సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. గంజి శ్రీను కొండమల్లేపల్లిలో వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నూతన వేడుకల్లో పాల్గొని వెళ్తూ ప్రమాదంలో వ్యక్తి మృతి

మునగాల, జనవరి 1 : స్వగ్రామానికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మునగాల మండల కేంద్రానికి చెందిన కైరోజు కర్ణాకర్‌చారి(38) ఖమ్మం జిల్లాలో నివాసముంటున్నాడు. డిసెంబర్ 31న ఆదివారం మునగాలలో ఉంటున్న తల్లిని ఖమ్మం తీసుకెళ్లేందుకు వచ్చాడు. అప్పటికే తల్లి ఖమ్మం వెళ్లినట్లు తెలిసింది. అనంతరం బంధువులు, స్నేహితులతో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నాడు. రాత్రి ద్విచక్రవాహనంపై ఖమ్మం బయల్దేరగా మద్దులపల్లి సమీపాన జరిగిన ప్రమాదంలో మృతిచెందాడు. మునగాలలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో..

సూర్యాపేట సిటీ, జనవరి 1 : కారు లారీ కిందకు దూసుకుపోయిన ప్రమాదంలో ఒకరు మృతిచెందిన సంఘటన జిల్లాకేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కారులో ముగ్గురు బయల్దేరారు. అతి వేగంగా వస్తున్న కారు జిల్లాకేంద్రంలోని హైటెక్ బస్టాండ్ వద్ద ముందున్న లారీని తప్పించబోయి దాని కిందికి దూసుకుపోయింది. ప్రమాదంలో ముందు కూర్చున్న మాలధారులు ఇద్దరు బతికి బయటపడగా వెనుక కూర్చున్న మేక సతీశ్(41) అక్కడికక్కడే మృతి చెందాడు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 1 : నల్లగొండ పట్టణంలో రోడ్డు వెడల్పు పనుల నిమిత్తం పలు కాలనీలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బస్టాండ్, డాక్టర్స్ కాలనీ, అన్సారీకాలనీలో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గెజిటెడ్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నవీన్

నడిగూడెం, జనవరి 1 :రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడిగా సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ గోరంట్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ నందిగామ ఈశ్వర్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

జానకమ్మ కుటుంబానికి బీమా చెక్ అందజేస్తున్న కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ/ మాడ్గులపల్లి : జనవరి 1: అధికారంలో లేకపోయినప్పటికీ కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం కొత్తగూడేనికి చెందిన సింగం జానకమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమెకు పార్టీ సభ్యత్వం ఉండడంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్ ఆమె భర్త సైదులుకు సోమవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో లేదని ఏ ఒక్క కార్యకర్త కూడా ఆవేదన చెందవద్దని పార్టీ ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందనిఅన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సింగం శివ, సూదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం వెంకట్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, దాసరి జానయ్య, కొండా నవీన్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

పల్లె వెలుగు బస్సు లెక్కడ..?

- గ్రామాల్లోకి రాని ఆర్టీసీ బస్సులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పల్లె వెలుగు బస్సు

హాలియా, జనవరి1 : నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు పల్లె వెలుగు బస్సులు రాక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు సరైన రోడ్డు వసతి లేదనే సాకుతో ఆర్టీసీ అధికారులు 15 ఏండ్ల క్రితం గ్రామాలకు వచ్చే బస్సులను నిలిపివేశారు. అయితే నియోజకవర్గంలోని 7 మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలో 340 అవాస గ్రామాలున్నాయి. గత ప్రభుత్వం అన్ని గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించింది. అయినా గ్రామాలకు బస్సులు నడపడం లేదు. ప్రధాన రహదారుల్లో తప్ప ఏ గ్రామానికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తున్నది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని నియోజకవర్గ మహిళలు వినియోగించుకోలేక పోతున్నారు.

మండల కేంద్రాలకే బస్సులు

గతంలో చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. హాలియా నుంచి తిరుమలగిరి మీదిగా రాజవరం, బోయగూడెం డొక్కలవానితండా వరకు, హాలియా నుంచి సూరేపల్లి వరకు, తిమ్మాపురం, రామడుగు, యాచారం, మారేపల్లి వరకు, నిడమనూరు మండలంలోని తుమ్మడం, వల్లభాపురం, నారమ్మగూడెం, ఎర్రబెల్లి వరకు, త్రిపురారం మండలంలో పెద్దదేవులపల్లి, అభంగాపురం, పూసలపాడు, కంబాలపల్లి, కాపువారిగూడెం, బడాయిగడ్డ, బొర్రాయిపాలెం, అప్పలమ్మగూడం, కన్నెకల్, పెద్దవూర మండలంలో పర్వేదుల, పులిచర్ల, చలకుర్తి, తిరుమలగిరి సాగర్ మండలంలో నాయకుడితండా, నెల్లికల్లు, చింతలపాలెం, అల్వాల, రంగుండ్ల, నేతాపురం గుర్రంపోడు మండలంలో చేపూరు, మొసంగి, ఎర్రెడ్లగూడెం, తేనేపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సులు వచ్చేవి. అయితే ఆర్టీసీ అధికారులు క్రమంగా బస్సులను తగ్గిస్తూ వచ్చారు. ప్రస్తుతం మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి, ప్రధాన రహదారుల్లో మినహా ఏ గ్రామానికి కూడా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు.

పెరుగుతున్న ప్రమాదాలు

గ్రామాలకు బస్సు సౌకర్యం లేక పోవడంతో చాలా మంది బైక్‌లపైన, ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్నారు. పేదలు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఆటోల వాళ్లు ఎక్కువ మందిని కూర్చోబెట్టుకోవడంతో పాటు వేగంగా నడపడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. దానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించగా.. గ్రామీణ ప్రాంత మహిళలు దానిని వినియోగించుకోలేక పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★ 800 Sq.Yds (120x60) East Facing 30 Feet Road, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు అమ్మకమునకు కలదు. ఫోన్ : 6303025110, 9888808442
NT-310845

FLAT FOR SALE
★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుస్తూ: 9182777638